# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 04- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 294 | పేజీలు 09 | వెల : 6/-




## కేజ్రీవాల్ అరెస్టు వెనుక ఓ భారీ కుట్ర

**న్యూఢిల్లీ:** కుట్రలో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అరెస్టు చేసిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారని ఢిల్లీ మంత్రి అతిషి శుక్రవారం వెల్లడించారు. ఒదటిసారి సమన్లు పంపించినపుడే కేజ్రీవాల్‌ను అరెస్టు చేయాలన్నది ఇడి ఉద్దేశమని అమిత్ షా ఇటీవల ఒక న్యూస్ చానల్‌కు ఇంటర్వ్యూలో చెప్పారని ఆమె ఆరోపించారు. కేజ్రీవాల్‌కు ఇడి నుంచి సమన్లు వచ్చిన నాటి నుంచే ఆయనను అరెస్టు చేయడానికి కుట్ర జరిగిందని విలేకరులత సమావేశంలో మట్లాడుతూ ఆమె ఆరోపించారు. అవి ఇడి పంపిన సమన్లు కావని అవి బిజెపి సమన్లని ఆమో ఆరోపించారు. ఇంత జరుగుతున్నా బిజెపి అధికార ప్రతినిధులు మాత్రం ఇడి ఒక స్వతంత్ర దర్యాప్తు సంస్థని, ఆ సమన్లతో బిజెపికి ఎటువంటి సంబంధం లేదని బుకాయించారని ఆమె విమర్శించారు. పదేళ్ల బిజెపి దుష్పరిపాలనను కేజ్రీవాల్ ఎండగతారని బిజెపి భయపడిందని ఆమె అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉందని, అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి జైలుకు పంపాలన్న ఉద్దేశం ఇడికి మొదటి నుంచి ఉందని స్వయంగా హెూం మంత్రే ఇంటర్వ్యూలో బయటపెట్టారని ఆమె తెలిపారు. కేజ్రీవాల్‌ను పిలిపించి అరెస్టు చేసేందుకు సమన్లు ఒక సాకు మాత్రమేనని అమిత్ షా అన్నారని ఆమె వెల్లడించారు.

### రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే

# కాంగ్రెస్‌నే గెలిపించాలి

- పునర్విభజన చట్టంలోని ఏ ప్రాజెక్టునూ కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదు
- సింగరేణిని ప్రయివేటీకరిస్తున్నా.. బీఆర్ఎస్ ఏమీ చేయలేకపోయింది
- చేనేత బకాయిలు తప్పకుండా చెల్లిస్తాం..
- గతిలేక ఇప్పుడు ప్రజలు తిరస్కరించిన కొప్పులను నిలబెట్టింది
- కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీజేపీ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే. దాని వాట్సాప్ యూనివర్సిటీలో చెప్పే మాటలన్నీ బూటకమే. ప్రజలను ఏమార్చి మత రాజకీయాలు చేస్తూ మెజార్టీవర్గం ఓట్లు దండుకుంటోంది. మెల్లిగా మనువాదాన్ని రాజ్యాంగం స్థానంలో తీసుకొచ్చే కుట్ర చేస్తోంది.. ఈ పదేండ్లలో ఏనాడూ జనాభా లెక్కలు తీయకుండా, కులగణన చేయకుండా దళిత, గిరిజన, బలహీనవర్గాల రిజర్వేషన్లను ఎత్తేసే కుట్రకు తెరలేపింది. ఇప్పటికే 8 రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు కేంద్రంలో 400 సీట్లు కావాలని అడుగుతోంది.. పొరపాటున మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే బలహీనవర్గాల రిజర్వేషన్లన్నీ తొలగిస్తుంది.. ఈ ఎన్నికల్లో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి, కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని సిరిసిల్ల, మల్కాజిగిరి పరిధిలోని ఉప్పల్‌లో నిర్వహించిన జనజాతర సభల్లో సీఎం ప్రసంగించారు. దేశాన్ని 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ హయాంలోనే ఎప్పటికప్పుడూ జనాభా లెక్కలు, కులగణన చేస్తూ రిజర్వేషన్లు కల్పిస్తూ వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి ప్రజలకు సమన్యాయం అందించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ ఫలితంగానే నేడు దళిత, గిరిజన, బలహీనవర్గాల వారు విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించగలుగుతున్నారని చెప్పారు. జనాభా దామాషా ప్రకారం బలహీనవర్గాలకూ 25శాతం రిజర్వేష న్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ఈ రోజు గడ్డం కాకా, వివేక్, లక్ష్మణ్‌కుమార్, సీతక్క ఇలా చెప్పుకుంటూ పోతే వెనుకబడిన తరగతుల నుంచి ఎంతో మంది రాజకీయాల్లో మంత్రుల స్థాయి వరకూ ఎదిగారన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధమైన బీజేపీ తమ మనువాదాన్ని తీసుకొచ్చే కుట్ర చేస్తోందన్నారు. అలా 8 రాష్ట్రాల్లో అడ్డదారుల్లోకి అధికారంలోకి కూడా వచ్చిందన్నారు. రాష్ట్రాల్లో రిజర్వేషన్ల రద్దుపై తీర్మానం చేయించి 400సీట్లు వచ్చాక లోక్‌సభలోనూ ఎత్తివేయాలనే కుట్రకు తెరతీసిందన్నారు. దీన్ని రాష్ట్ర ప్రజలంతా గమనించి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన చట్టంలో ఖమ్మం జిల్లాలో బయ్యారం ఉక్కు కర్మాగారం, రంగారెడ్డి జిల్లాలో ఐటీఐఆర్, వరంగల్ రైల్వేకోచ్, గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎంలను కాంగ్రెస్ మంజూరు చేసినా.. మోడీ ఏ ఒక్కటీ ఇవ్వలేదన్నారు. గుజరాత్‌కు తప్ప తెలంగాణకు ఇచ్చిందేమీ లేదని, ఆ పార్టీకి తెలంగాణలో ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు.

### ఎన్నికల కోడ్ ముగియగానే

### బకాయిలు చెల్లిస్తాం..

'మొన్నటి వరకు ఉన్న ఉద్దెరోడు రాష్ట్రానికి రూ.40వేల కోట్ల బకాయిలు పెట్టి పోయిండు. సిరిసిల్ల చేనేతలకు రూ.270కోట్లు ఉద్దెర పెట్టాడు. మా ప్రభుత్వం ఇప్పుడు వెంటనే రూ.50కోట్లు చేనేతలకు విడుదల చేస్తుంది. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగతా బకాయిలు చెల్లిస్తాం' అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. మరోవైపు అన్నీ ఉన్నా.. అల్లుని నోట్లో శని అన్నట్టుగా.. ఈ ప్రాంత అల్లుడిగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ పదేండ్లలో రూ.20లక్షలు ఖర్చు చేసి, రూ.7లక్షల కోట్ల అప్పులు చేసి కూడా ఈ ప్రాంత నిర్వాసితులకు చేసిందేమీ లేదన్నారు.

# కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమే..

- బీజేపీకి 200సీట్లు కూడా డౌటే
- మోడీ ఛోటే భారులు అదానీ, రేవంత్
- సింగరేణిని ముంచేందుకు కుట్రలు
- బీఆర్ఎస్ బలంగా ఉంటేనే కాంగ్రెస్ వాగ్దానాలు నెరవేరుస్తది : రామగుండం బస్సుయాత్రలో మాజీ సీఎం కేసీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని, బీజేపీ 200 సీట్లు కూడా గెలిచే పరిస్థితి లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 48 గంటల నిషేధం తర్వాత బీఆర్ఎస్ బస్సు యాత్ర శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా రామగుండంకు చేరుకుంది. వేలాది మంది నాయకులు, కార్యకర్తల ర్యాలీ నడుమ రామగుండం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని టీ జంక్షన్ నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, దీంతో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదనతో ఒక మాట అన్నందుకే ప్రభుత్వం కక్ష్య గట్టి ఈసీకి ఫిర్యాదు చేసి తనపై నిషేధం విధించేలా చేశారన్నారు. ఇదే ప్రధాని, కేంద్ర మంత్రి ఇష్టానురీతిగా మాట్లాడితే ఎన్నికల కమిషన్ ఎలాంటి నిషేధాలు విధించడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు నెలల కిందటి పరిస్థితులకు ఇప్పుడున్న పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉందని, జిల్లాలో 50వేల ఎకరాలకుపైగా పంట ఎండిపోయిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో సాగునీరు అందక పంట ఎండిపోయిన దాఖాలాలు లేవని, కరెంట్ కోతలు లేవని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలో పాత పరిస్థితులే ఎదురవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న బస్సు ఫ్రీని సమర్థిస్తున్నామని, తమకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ దీనివల్ల ఎంతో మంది ఆటో కార్మికులు కుటుంబం గడవక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేసేలా ఉద్యమించాలని, దానికి అండగా తాము అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో అడ్డగోలుగా హామీలు ఇచ్చి అమలు చేయడంలేదన్నారు. సింగరేణిని నిండా ముంచిందే కాంగ్రెస్ అని, గతంలో వారసత్వ ఉద్యోగాలను తిరిగి కారుణ్య నియామకాల కింద అమలు చేయించి, 19వేల మంది పిల్లలకు ఉద్యోగాలు కల్పించామని, సింగరేణి పేరిట మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించామని తెలిపారు. ఇప్పుడు నరేంద్ర మోడీ, రేవంత్ రెడ్డి కలిసి సింగరేణిని ప్రయివేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, కార్మికులు జాగ్రత్తగా ఉండాలన్నారు. సింగరేణి ప్రయివేటీకరణను అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు ఎంపీలుగా గెలవాలని, ఆ బాధ్యత ప్రజలపైనే ఉందని, ఈ సారి బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుడిగా పని చేసిన, కార్మిక కష్ట సుఖాలు తెలిసిన కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బాల్క సుమన్, దాసరి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్..




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ క్రమంలో పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు అరెస్టు కోసం ఐపిసి 73 కింద వారెంట్ జారీ చేయాలని పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నోటీసులో ప్రభాకర్ రావు నాన్ బెయిలబుల్ సెక్షన్‌లో ప్రధాన అనుమానితుడని కోర్టుకు పోలీసులు వెల్లడించారు. అతను అరెస్టును తప్పించుకునే ఉద్దేశంతోనే విదేశాలకు వెళ్లిపోయాడని పోలీసులు కోర్టుకు వివరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు అరెస్ట్ తప్పని సరిగా మారిందని పోలీసులు కోర్టుకు పిటిషన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు సోమవారానికి విచారణ వాయిదా వేసింది. 73 వారెంట్‌కు కోర్టు అనుమతిచ్చిన వెంటనే ప్రభాకర్ రావుకు ప్రభుత్వ అనుమతితో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చి పాస్ పోర్ట్ స్టాంపింగ్ ద్వారా అతను ఉన్న దేశంలోని పోలీసులకు అరెస్ట్ వారెంట్ సమాచారం ఇచ్చి అతనిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తీసుకరావాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే జరిగితే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో పార్ట్-2 మొదలవుతుందని పోలీసులు వర్గాలు చెబుతుండటం ఆసక్తిని రేపుతోంది.

మిగతా 8లో..

TIMES OF VARTHA (04-05-24)f_times of varha main (13-2).qxd 5/4/2024 5:15 AM Page 2



## వివి ప్యాట్లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలి..



### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తయిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను స్ట్రాంగ్‌రూమ్‌ల్లో భద్రపర్చాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కురోటితో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కురోటి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు 25 శాతం, వీవీ ప్యాట్లు 40శాతం అదనంగా ఏర్పాటు చేస్తున్న ట్లు చెప్పారు. మొదటి దశ ర్యాండమైజేషన్‌లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఆటోమేటిక్‌గా నియోజకవర్గం, పోలింగ్ బూత్ వారీగా ఏఏ యంత్రాలు కేటాయించాలో జనరేట్ చేసిన జాబితాను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆ జాబితా ప్రకారం వాటిని పటిష్ట భద్రత మధ్య తరలించి ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరుస్తామని చెప్పారు. రెండోదశ సిబ్బంది ర్యాండమైజేషన్ జరుగుతుందని, మూడో దశ ర్యాం డమైజేషన్‌లో ఎన్నికల సామగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం చేస్తామని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. అభ్యర్థులతో పాటు ఎన్నికల సిబ్బంది అందరూ విధిగా నిబంధనలు పాటించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలకే మళ్ళీ కండువాలు వేసి ఫోటో దిగారు



### బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు చప్పట ముత్యంరెడ్డి.

### నిజాంపేట మండలం చల్మెడ గ్రామం నుంచి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కూడా వెళ్లలేదు.

### బీ ఆర్ఎస్ చేసే పనులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో నుంచి గురువారం రోజున చల్మెడ గ్రామానికి చెందిన బీ అర్ ఎస్ వ్యక్తులే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో 90 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీ అర్ ఎస్ పార్టీ లో చేరినట్లు పత్రికల్లో ప్రకటనలు చేశారు. ఈ విషయం స్పందించిన స్థానిక చల్మెడ గ్రామస్తులు స్థానిక బిఆర్ఎస్ నాయకుల పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చపెట్ట ముత్యంరెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా ఈ విషయం పట్ల బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం పట్ల తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతోనే బీ ఆర్ ఎస్ నాయకులు దొంగ నాటకాలు ఆడుతున్నారని వారు చేస్తున్నటు వంటి పనులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని. మండలంలో గాని స్థానిక గ్రామంలో గాని ఎవరికి తెలియకుండా రెండు వాహనాల్లో వెళ్లి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులే తిరిగి బీఆర్ఎస్ కాండవ ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో కప్పుకొని కాంగ్రెస్ నాయకులు చేరినట్లు పత్రికా ప్రకటన ఇవ్వడం సరికాదని మా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కూడా నిజాంపేట మండలం నుంచి గాని చల్మెడ గ్రామం నుంచి గాని బీ ఆర్ ఎస్ పార్టీలోకి వెళ్లలేదని ఇటువంటి దుశ్రప్రచారాలు మంచివి కావానీ హెచ్చరించారు. కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులకు భయం పుట్టుకుంది. ఓటమి భయంతోనే ఇటు వంటి డ్రామాలాడుతున్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు మేము గుండెల్లో పెట్టి చూసుకుంటాం. మీకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటాం. ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారానైనా వాళ్లకు కనువిప్పు జరిగే విధంగా భారీ మెజారిటీతో మన ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకుందామని కార్యకర్తలకు నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి, బాజా రమేష్, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, బొమ్మని మల్లేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీ ఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం పరిధిలోని నస్కల్ గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం కార్యక్రమం చేపట్టామన్నారు మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి తూప్రాన్



మెదక్ జిల్లా టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని గజ్వేల్ నియోజకవర్గం లోని తూప్రాన్ లోని బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఉదయం తూప్రాన్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో ప్రతి ఇంటికి గడపగడపకు పార్టీ కరపత్రాలను అందజేస్తూ వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు సతీష్ చారి, బందెల నరేష్, రాజు, చంద్రం, మహేష్, తదితరులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు

## ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆన్లైన్ సేవలు ప్రారంభం

టైమ్స్ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్




మెదక్ జిల్లా రామంపేట మండలం కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆన్లైన్ సేవలను ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు లింబాద్రి ప్రారంభించారు. నూతనంగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ అపాయింట్మెంట్ ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవలందించడం కోసమే క్యూఆర్ కోడ్ క్యాన్ ఏర్పాటు చేసినట్లు లింబాద్రి తెలిపారు

## పెరుగుతున్న ఓటర్లు. తగ్గుతున్న ఓటింగ్ కారణమేమిటో...?

### ఓటింగ్ శాతం పెంచేతందుకు అధికారుల చర్యలు ఫలించేనా.

### అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల మధ్య తేడా ఎందుకు



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

ఎలక్షన్ కమిషన్ చేపడుతున్న చర్యలతో ఓటర్ల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది. 18 ఏళ్లు నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుండడంతో అర్హత ఉన్నవారు ముందుకు వచ్చి నమోదు చేసుకుంటున్నారు. ప్రతి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల సంఖ్య పెరుగుతోంది. కాగా అధికారులు విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ పెరిగిన ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ శాతం మాత్రం పెరగడం లేదు. 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెరిగినప్పటికీ మెదక్‌లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటింగ్ శాతం తగ్గింది. అలాగే 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 2019 పార్లమెంట్ఎన్నికల్లో సైతం ఓటింగ్ శాతం తగ్గడం గమనార్హం. మెదక్ జిల్లాలో 74 శాతం, సిద్దిపేట జిల్లాలో 72.18 శాతం, సంగారెడ్డి జిల్లాలో 67.56 శాతం ఓటింగ్ మాత్రమే జరిగింది. వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా అధికార యంత్రాంగం గ్రామాలు, పట్టణాల్లో ఓటు విలువ, ఓటు హక్కు ప్రాధాన్యం తెలిపేలా, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ పోలింగ్ అనుకున్నంత స్థాయిలో జరగడం లేదు. ప్రజలు అసెంబ్లీ ఎన్నికలపై చూపినంత ఆసక్తి పార్లమెంట్ ఎన్నికలపై చూపడం లేదు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలు సైతం అసెంబ్లీ ఎన్నికల సమయంలో వీలైనంత వరకు ప్రతి ఓటరును కలిసే ప్రయత్నం చేయడంతోపాటు వీలైనంత ఎక్కువ మందిని పోలింగ్ కేంద్రానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఉద్యోగం, ఉపాధి రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న ఓటర్లకు వాహనాలు ఏర్పాటు చేసి తీసుకువచ్చి ఓటు వేసేలా చూస్తున్నారు. కానీ పార్లమెంట్ఎన్నికల్లో ఆ పరిస్థితి ఉండటం లేదు. దీనివల్ల ఓటింగ్ శాతం తగ్గుతోంది.. 23 లక్షలు పెరిగారు మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 2019 ఎన్నికలకు ఇప్పటికి 2.23 లక్షల మంది ఓటర్లు పెరిగారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో 16,04,947 మంది ఓటర్లు ఉండగా ఇప్పుడు ఓటర్ల సంఖ్య 18,28,210కి పెరిగింది. గత ఫిబ్రవరి 8న ప్రకటించిన తుది ఓటరు జాబితా ప్రకారం 18,12, 858 మంది ఓటర్లు ఉండగా రెండు నెలల్లో 15,352 మంది ఓటర్లు పెరిగారు. గత పార్లమెంట్ఎన్నికలతో పోలిస్తే ఈ సారి 2,23 లక్షల ఓటర్లు పెరగ్గా, తదనుగుణంగా ఈ సారి ఎన్నికల్లో ఓటింగ్‌శాతం పెరుగుతుందో లేదో చూడాలి.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 30 మంది ట్రాక్టర్ యూనియన్ సభ్యులు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లోకి చేరికలు

### కాంగ్రెస్ కాండూవా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామంలో గల ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఈరోజు శుక్రవారం మైకు నర్సింలు ఆధ్వర్యంలో 30 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరి డాక్టర్ మైనంపల్లి ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పడం ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో నాలం స్వామి గౌడ్,. సాకలి శీను, సాకలి నరసింహులు, ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ కాండూవా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి పథకాలను చూసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను చూసి ప్రభుత్వం ప్రజలకు కచ్చితంగా న్యాయం చేస్తుందన్న ఆశయంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదును గెలిపించే వరకు పోరాడుతామని తెలిపారు. వీరికి కాండూవా కప్పిన సందర్భంలో డాక్టర్ మైనంపల్లి ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని 10 సంవత్సరాలు బీ ఆర్ ఎస్ చేసిన అవినీతి కుంభకోణాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటి బయటకు తీసుకుంటూ వస్తుందని బీ ఆర్ ఎస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలతో రెచ్చగొట్టడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని తెలిపారు. పార్టీలో చేరిన సభ్యులను ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటుందని కార్యకర్తలను ఎప్పటికీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని నాయకులము కార్యకర్తలం అందరం కలిసి మన మెదక్ ఎంపీ అభ్యర్థి అయిన నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మైక్ నర్సింలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి ఎంపీ అభ్యర్థిగా క్యామ మల్లేష్ గెలవడం ఖాయం

### మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి ఎంపీ అభ్యర్థిగా బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలవడం ఖాయమని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాలులో నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని , వానిని అమలు చేయడం సాధ్యం కాదని తెలిపినారు, కాంగ్రెస్ బిజెపి కుట్రలు ప్రజలకు అర్థమైందని వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు, రేవంత్ మోడీలు కలిసి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని కాంగ్రెస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని అన్నారు. ప్రజల పక్షాన నిలబడింది ఒక కేసీఆర్ మాత్రమేనన్నారు, రాష్ట్రంలో 16 ఎంపీ నియోజకవర్గాలను బి ఆర్ఎస్ పార్టీ కైవసం చూసుకుంటుందని అన్నారు, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దీపిక యుగంధర్ రావు, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశం, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, కార్మిక విభాగం గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్, దొంగరి శ్రీనివాస్, తదితర బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సమక్షంలో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన డీసీసీబీ ,డీసీఎంస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు గారు, తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ గారు మరియు బిజెపి జిల్లా నాయకురాలు ఝాన్సీ రెడ్డి వారితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది, నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారు, అనురాధ కిషన్ రావు గారు, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ గారు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
04-05-2024


# చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం



**బుల్కాపూర్, చిన్న శంకర్‌పల్లి వార్డులు, మాసానిగూడ గ్రామం లో ఎన్నికల ప్రచారం: నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్**

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

దేశంలో, రాష్ట్రంలో ఎవరెన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ బీమ్ భరత్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సి పాల్టీ పరిధిలోని బుల్కాపూర్, చిన్న శంకర్‌పల్లి వార్డులు, మాసాని గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరు గ్యారంటీలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటువేసి రంజిత్ రెడ్డిని ఆదరించాలని భీమ్ భరత్ విజ్ఞప్తి చేశారు. అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం 6 గ్యారెంటీ లను అమలు చేశారని కొనియడారు.

రాబోయే పంద్రాగస్టు వరకు రైతులకు రెండు లక్షల మేరకు రుణమాఫీ చేస్తానని సిఎం రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని భీమ్ భరత్ గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ ఉదయమో హన్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ, చేవెళ్ల అసెంబ్లీ కోఆర్డినేట ర్ జ్యోత్స్న శివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్ గుప్త, ఐఎన్ టియుసి జనరల్ సెక్రటరీ శేరి అనంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నసీరుద్దీన్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్ రామిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మమ్మ రాంరెడ్డి, నూర్జా బేగం తౌఫిక్, శ్వేతా పాండురంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పెంటయ్య, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శివ యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీధర్, కాశెట్టి మోహన్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, మహబూబ్ హుస్సేన్, రాజు గౌడ్, యాదయ్య గౌడ్, ఎజాస్, సింగాపురం మాజీ ఎంపిటిసి రామ్ చందర్, శ్రీశైలం, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాదిరెడ్డి సమ్మిరెడ్డి, ముప్పిడి వెంకట్ రెడ్డి, నారాల విజయపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీధర్ గౌడ్, మల్లికార్జున్, చేవెళ్ల బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమ్యా రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, ప్రత్యూష, పుష్పమ్మ, సుశీల, మహమ్మద్ ఆలియా ఆఫీస్,అమృత, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రఘు నందన్ రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**ప్రచారంలో పాల్గొన్న మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపు కోసం బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల కోసం ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను ప్రజలకు ఇంటింటికి తిరిగి ప్రచార పత్రాలను పంచుతూ మన మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవ నేనీ రఘునందన్ రావు గెలిస్తే ఢిల్లీలో ప్రధానమంత్రి మోడీ గారు గెలిచినట్టేనని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ వెంకటాపూర్ బూత్ స్థాయి కార్యకర్తలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నారాయణపురం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాలు అధ్యక్షులు చిలివరు సైదులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్,జిల్లా యువజన,క్రీడల కార్యాలయం ద్వారా ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించడం జరిగినది. మే1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు టైక్వాండో వాలీబాల్, యోగలలో 8 నుండి 14 సంవత్సరాలు కలిగిన బాల బాలికలకు శిక్షణ ఇవ్వ బడుతుంది. శిక్షణ అనంతరము శిక్షణ శిబిరంలో పాల్గొన్న బాల బాలికలకు జిల్లా యువజన,క్రీడల కార్యాలయం ద్వారా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను ఇవ్వ బడుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యొక్క వేసవి ఉచిత శిక్షణ శిబిరమును గ్రామంలోని అర్హత కలిగిన బాలబాలికలు ఉపయోగించుకోవాలని చరవాణి వైపు అంకితం కాకుండా పిల్లలకు క్రీడామైన దానం వైపు వెళ్లే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వారికి చదువుతో పాటు క్రీడలను కూడా అలవాటుపరచుకోవాలని ఈ యొక్క వేసవి శిక్షణ శిబిరం క్రీడా కారులుగా ఎదగడానికి ఒంతో గాను ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగినది. ఈ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు సిలువేరు సైదులు,స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఉప్పల రవికుమార్,సురపల్లి ప్రతాప్,కోచ్ వెంకటేష్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## బీసీలంతా ఏకమై కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించండి

**భారీ సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

బీసీలంతా ఏకమై చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు అన్నారు. శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హాయంలో పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. చేవెళ్ల గడ్డపై టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమన్నారు. కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ పాపారావు, సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్, కౌన్సిలర్లు రాధా బాలకృష్ణ, గోపాల్, మాజీ సర్పంచులు శ్రీనివాస్, శ్రీకాంత్, నరసింహారెడ్డి, గోపాల్, ఎంపిటిసిలు బద్దం సురేందర్ రెడ్డి, యాదగిరి, మాజీ ఉప సర్పంచులు దండు సంతోష్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, మాణిక్యం, విక్రాంత్ సింగ్, సాయికిరణ్ రెడ్డి, ప్రశాంత్, విజయ్ పాల్గొన్నారు.

## వేసవిలో ఆయిల్ ఫామ్ తోటలను కాపాడుకోవాలి

**మరియు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి: జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్‌జిల్లా ప్రతినిధి

శుక్రవారం మహబూబాబాద్ జిల్లా లో పలు ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ రైతులకు వేసవి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్ మ్యాన్యుర్ (పచ్చి రొట్ట ఎరువులు),అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం గురించి రైతుకు పలు సాంకేతిక సలహాలు సూచనలు చేశారు. అలాగే నూతన రైతులు పంట మార్పిడి చేసి, మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి నాగరాజు, రైతులు ప్రతాపనేని. పుల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

## ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె మండల కేంద్రం లో ఓటు హక్కు వినియోగం కోసం కేంద్ర ఎన్నికల సంఘం వయో వృద్దులు వికలాంగులు నడువలేని ప్రతి ఒక్కరికీ తమ ఓటు హక్కును ఇంటి వద్దనే విని యోగించుకునే విధంగా అవకాశం కల్పించడం తో శుక్రవారం ఓటు హక్కు ను మోతె మండల కేంద్రం లో పార్లమెంట్ అభ్యర్థి కి ఓటు వేసి పల్లెల వనిత ద్వియంగురాలు అయిన ఓటు హక్కు ను సద్వినియోగం చేసున్నట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమం లో యస్ ఐ వెంకటరెడ్డి , అర్ఐ మన్సూర్ అలీ, బి యల్ ఒ డి పద్మ సిబ్బంది పాల్గొన్నారు.

## మొబైల్ మెడికల్ యూనిట్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ గ్రామంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ వారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దీర్ఘకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి రక్త పరీక్ష లు ,మూత్ర పరీక్షలు, గుండెకు సంబంధించిన పరీక్షలు, నిర్వహించి చికిత్స అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ బాన్సువాడ డివిజన్ ఐఆర్సిఎస్ వైస్ చైర్మన్, తో పాటు ఐ ఆర్ సి ఎస్ జిల్లా కోశాధికారి దస్తీరం ,డివిజనల్ సభ్యుడు గంగుల గంగారం, కార్యదర్శి స్రవంతి, ఎం ఎల్ హెచ్ పి తిరుమలేష్, ఆరోగ్య కార్యకర్తలు రామచంద్ర కులకర్ణి, కల్పన, జ్యోతి, మీనా, తో పాటు ఆశా కార్యకర్తలు విమల, టీం సిబ్బంది ప్రమోద్, ప్రీతి, తదితరులు, పాల్గొన్నారు.

## సొంత గూటికి బీజేపీ మోస్రా మండల మాజీ అధ్యక్షుడు స్వామీ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బీజేపీ మాజీ మోస్రా మండల అధ్యక్షులు కోనపురం స్వామి గౌడ్ సొంతగూటికి చేరారు. వర్ని మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన బీజేపీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్,రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ ల సమక్షంలో తిరిగి కాషాయ కండువా కప్పుకున్నారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన బీజేపీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ సొంత గూటికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం

**మాజీ ఎంపిపి మొహమ్మద్ ఎజాజ్ ఆధ్వర్యంలో నెక్ బిబి సాహెబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, దువా, చేసిన పట్టణ మైనార్టీ ముఖ్యనాయకులు..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బాన్సువాడ లో ఉన్న ప్రముఖ దర్గా అయినటువంటి హాజరత్ బీబీ సాహెబా దర్గాలో చాదర్ సమర్పించడం జరిగింది. పార్టీ అభ్యర్థి అయినటువంటి గాలి అనిల్ కుమార్ గెలుపు నాకు దూవ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బారాస పార్టీ సీనియర్ నాయకులు ఎజస్ ,బాబా , 3వ వార్డు కౌన్సిలర్. హాకిమ్, ఆరిఫ్,, మెయిన్, ఇలియాస్ ఖాన్, బాబా, 3వ వార్డు కన్వీనర్ ఇలియాస్. యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ

**ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని నసుల్లాబాద్ మండల కేంద్రాలలో ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీల వద్దకు వెళ్లి శుక్రవారం ఉచితంగా మజ్జిగ పాకెట్లు పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న సురేష్ షెట్కర్ను ఈనెల 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీకి బహుమతిగా పంపాలని కోరారు. ఉపాధి హామీ కూలీలు వివరించిన సమస్యలు విని పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు,ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 04-05-2024



# అబ్జర్వర్ సమక్షంలో కొనసాగిన ప్రక్రియ

**కలెక్టర్ నేతృత్వంలో ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్**

**హాజరైన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్




పార్లమెంటు సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో ఈవీఎం ల రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను శుక్రవారం పూర్తి చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎదుట ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్ జరిపారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 1808 పోలింగ్ కేంద్రాలకు కేటాయించే బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్క్రీన్ పై పారదర్శకంగా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను అభ్యర్థులు, ఆయా పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే పార్లమెంటు పరిధిలోని ఆర్మూర్, బోధన్, బాల్కొండ, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, కోరుట్ల, జగిత్యాల శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, ఇప్పటికే ఆయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వాటిని భద్రపర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 246 పోలింగ్ కేంద్రాలు కలిగిన బోధన్ సెగ్మెంట్ కు 614 బీ.యూలు, 307 సీ.యూలు, 344 వివి.ప్యాట్లు, 289 పోలింగ్ కేంద్రాలు కలిగి ఉన్న నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్ కు 722 బీ.యూలు, 361 సీ.యూలు, 404 వివి.ప్యాట్లు, 293 పోలింగ్ కేంద్రాలు గల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి 732 బీ.యూలు, 366 సీ.యూలు, 410 వివి.ప్యాట్లు, 247 పోలింగ్ కేంద్రాలు కలిగిన బాల్కొండ శాసనసభ నియోజకవర్గానికి 616 బీ.యూలు, 308 సీ.యూలు, 345 వివి.ప్యాట్లు, 262 పోలింగ్ కేంద్రాలు కలిగిన కోరుట్ల శాసనసభ నియోజకవర్గానికి 654 బీ.యూలు, 327 సీ.యూలు, 366 వివి.ప్యాట్లు, 254 పోలింగ్ కేంద్రాలు కలిగిన జగిత్యాల నియోజకవర్గానికి 634 బీ.యూలు, 317 కంట్రోల్ యూనిట్లు, 355 వివి.ప్యాట్ల చొప్పున ర్యాండమైజేషన్ జాబితా ప్రకారంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండ పాటిస్తూ పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చేపడుతున్నామని అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో శనివారం నుంచి కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల పరిధిలో ఈ నెల 5 నుంచి కమిషనింగ్ చేపడతారని కలెక్టర్ వివరించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సాకేత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త– బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త స్వచ్ఛందంగా తరలివచ్చి సైనికుల పనిచేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో నాయకులు ప్రసంగించారు. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే అమలుపరిచే ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం ఉన్నందున, కేంద్రంలో అధికారం చేపడితే అభివృద్ధికి సునాయాసంగా ఉంటుందని ప్రజలకు గుర్తు చేయాలని తెలిపారు. కార్యకర్తలు నాయకులు గ్రూప్ రాజకీయాలు పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా ప్రచారం చేపట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సురేష్ షట్కర్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్, నాయకులు మొహ రిల్ శ్రీనివాసరావు, మంత్రి గణేష్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, పాత బాలకృష్ణ గుప్తా తో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలో బారాసా నాయకులు ప్రచారం జోరు...



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కేంద్రం లోని అన్ని వార్డులలో శుక్రవారం బారాస నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. స్థానిక వార్డు కౌన్సిలర్లు, బారాస వార్డ్ కమిటీ నాయకులు, 100 ఓటర్ల ఇన్చార్జిలు, అభిమానులు, కార్యకర్తలు, అందరూ కలిసికట్టుగా ఇంటింటికి తిరుగుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేపడుతున్నారు. ఈనెల 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో బారాస పార్టీ బలపరిచిన అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని మహాశయులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల పాదయాత్ర ప్రచారం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం రాత్రి బిజెపి కార్యకర్తలు నాయకులు పాదయాత్రగా బయలుదేరి ప్రధాన రహదారి గుండా ప్రయాణిస్తూ బిజెపి బలపరిచిన జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నినాదించారు. బిజెపి పార్టీకి, బీబీ పాటిల్ కు అనుకూలంగా నినాదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బీ ఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిరాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు పోచమ్మల బాబు, కటికే బాబు , రాజేందర్, చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, సుదర్శన్, పెద్ద మల్లారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టెంట్ హౌస్ స్వామి, నాయకులు ఇటిక్యాల సురేందర్ రెడ్డి, తిప్పని ఇస్తారి, వడ్ల శ్రీనివాస్ , ఎల్లం రెడ్డి, పుట్ట బాలు, విట్టల్ రెడ్డి, పిల్లి సంతోష్, నట్ట లింగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ శ్రేణుల ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ మండలంలోని ఉట్ పల్లి గ్రామంలో బీజేపీ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటువేసి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుమన్,గోపాలకృష్ణ, మనోహర్,ఈశ్వర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 రుణమాఫీ ఇచ్చేది ఏ సంవత్సరమో చెప్పాలి

**ఎకరానికి మొత్తం 22,500 ఇచ్చాడా..?**

**ఎంపీ అరవింద్ తెస్తానన్న ఈ పసుపు బోర్డు, గల్ఫ్ పాలసీ ఎక్కడ..?**

**ఎన్నికల ప్రచారంలో బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేశాడని భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఇందల్వాయి మండలం గన్నారం, మేఘ్య నాయక్ తాండ, గ్రామాల్లో ఎన్నికల ప్రచార భాగంలో స్ట్రీట్ కార్నర్ మీటింగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.... ఐదు నెలల క్రితం అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారంటీలలోని రూ.4వేల పెన్షన్, రైతుబంధు రూ.15000, యువతకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ప్రతి ఒక్కరికి సౌభాగ్య లక్ష్మి కింద 2500, ఈ స్కీములన్ని ఎక్కడ అని గ్రామాల్లోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిడదీయాలన్నారు. సమాధానం చెప్పలేక తిరిగి పారిపోతారన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిందా...? రైతుబంధు ఇచ్చిందా...? రైతు భీమా ఇచ్చిందా..? సీఎం సహాయనిధి ఇచ్చిందా అని ప్రశ్నించారు. ఏ ఒక్క స్కీమును అమలుపరిచే దమ్ము లేదని, చెప్పేటివేమో జూటా మాటలు కోటలు దాటుతున్నాయన్నారు. ఇక బిజెపి పార్టీ స్థానిక ఎంపీ ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి గెలవగానే పసుపు బోర్డు తెస్తానన్నావ్, గల్ఫ్ పాలసీ తెస్తానన్నావు, షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానన్నావు, అన్ని జూట మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గెలిచిన ఎంపీ అరవింద్ ప్రజలను కోట్లు ఎలా అడుగుతున్నామని ప్రయత్నించారు. అదేవిధంగా మోదీ ఇస్తానన్న 15 లక్షలు ఎక్కడ..? రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ..? అని ప్రశ్నిస్తూ బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఈనెల 13వ ఎలక్షన్ రోజున ప్రజలు మీ అమూల్యమైన ఓటుతో కర్రుకాల్చి వాత పెట్టాలని, టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. గెలిచిన తర్వాత గల్ఫ్ లో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్న వారికోసం గల్ఫ్ పాలసీ కొట్లాడి తీసుకువస్తానన్నారు. అదేవిధంగా రైతులకు పసుపు బోర్డు తీసుకువస్తానని మాటిస్తూ ఓటు వేసి ఆశీర్వదించండి, సేవకుడిగా పని చేసి పెడతా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎంపీపీ రమేష్ నాయక్, జడ్పిటిసి సుమన రెడ్డి, మండల అధ్యక్షుడు దాస్, మండల జాయింట్ సెక్రటరీ పులి శ్రీనివాస్, ఎంపీటీసీలు లావణ్య, సుధీర్, బాబురావు, సిహెచ్ దాసు, శ్రీను, సుధాకర్, క్రాంతి, అంబర్ సింగ్, బీరేష్, సాంబార్ శ్రీకాంత్, దిగవత్ రమేష్, శ్రీనివాస్ కచ్చకాయల శ్రీనివాస్, పిండి గంగాధర్, రాజేందర్, దేవన్న, శ్రీకాంత్ ,టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేసవి ఎండలు తస్మాత్ జాగ్రత్త..!

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



వేసవి ఎండలకు వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మే నెలలో ఎండ తీవ్రత అధికంగా ఉంది ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్త తీసుకోవాలి . వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేసవిలో సాధారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్,చర్మ వ్యాధులు వస్తాయని, సరైన సమయంలో చికిత్స తీసుకోని ఎడల ప్రాణాంతకం అవుతుంది. వడదెబ్బకు గురైన వారిలో నీటి శాతం తగ్గి, శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుంది ,దీంతో గుండె, రక్తనాళాలు, కిడ్నీలు దెబ్బ తింటాయి. శరీరంలోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లడంతో మనిషి నీరసించి జ్వరము, వాంతులు, విరోచనాలు, తల తిరగడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి ,వడదెబ్బ తగిలిన వారిని వెంటనే నీడలోకి తీసుకువెళ్లాలి.చల్లటి నీటితో శరీరాన్ని తుడిచి శరీర ఉష్ణోగ్రతలు తగ్గేలా చేయాలి, సమస్య తీవ్రతను బట్టి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలి. ముఖ్యంగా గర్భిణీ మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు ఎండ వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి. ఉదయం 11 గంటల నుండి 5 గంటల వరకు ఎండకు దూరంగా ఉండాలి. ప్రతి ఒక్కరు రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి ,నీరసంగా ఉంటే ఓఆర్ఎస్, గ్లూకోస్ కలిపిన నీటిని తీసుకోవాలి ,ఇంటిలోనే కాచి చల్లార్చిన లీటర్ నీటిలో అర స్పూన్ సాల్ట్, ఆరు స్పూన్ల షుగర్ వేసి ఓఆర్ఎస్ ను తయారు చేసుకొని నీరసంగా ఉన్నప్పుడు తీసుకోవచ్చు , వేపుడు పదార్థాలు టీ, కాఫీ,జంక్ ఫుడ్స్, ఆల్కహాల్(మందు) తగ్గించాలి. పిల్లలకు మెత్తని నూలు దుస్తులు వేసి ద్రవ పదార్థాలు ఎక్కువగా ఇవ్వాలి. పుచ్చకాయ, కొబ్బరి బొండం, మంజీగ, నిమ్మ రసం,తాటి ముంజలు, కీర దోస వంటివి నీటి శాతం పెంచే అధిక లవణాలను శరీరానికి అందిస్తాయి. ఎండలోకి వెళ్ళేటప్పుడు తలకు టోపీలు, తువ్వాలు ధరించి బయటకు వెళ్లే సమయంలో తగు జాగ్రత్త తీసుకోవాలి, నల్ల దుస్తులకు దూరంగా ఉండాలి. పి హెచ్ సి లో ఓఆర్ఎస్ డ్రింక్ కార్నర్ ను ఏర్పాటు చేయడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు స్థానిక ఆసుపత్రిలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని పి హెచ్ సి లలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ఉపాధి హామీ కూలీలు మరియు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేయుచున్నాను.

## మోడీ వైపే మొగ్గు చూపుతున్న ప్రజానీకం

**ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



పార్లమెంట్ ఎన్నికల మహాజన్ సంపర్క్ లో భాగంగా 37వ డివిజన్ కార్పొరేటర్ ముత్యాలు ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారంలో ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ప్రజలు ప్రశ్నిస్తున్నారని, తిరగబడుతున్నారని, ఆరు గ్యారంటీల, 420 హామీల నాటకం బట్టబయలు అవుతుందని, ప్రజల దృష్టి మరల్చడానికి కాంగ్రెస్ బిజెపి పై బురద చల్లుతుందని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, బిజెపి మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని నమ్ముతున్నారని అన్నారు. దేశ ప్రజలందరు మోదీ వెంట ఉన్నారని, తప్పకుండ ఇందూర్ లో మరో సారి కాషాయ జెండా ఎగురావేస్తాం అని, అర్బన్ నుంచి అత్యధిక మెజారిటీ సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేసారు. అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరు బిజెపికి ఓట్లు వేయాలన్నారు. నరేంద్ర మోడీ వచ్చే ఐదు సంవత్సరాలు ఉచితంగా రేషన్ ఇస్తారన్నారు. ఎంపీ అభ్యర్థి అరవింద్ ధర్మపురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మోడీ సహకారంతో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ లు శ్రీనివాస్, మురళి కృష్ణ, మండల అధ్యక్షుడు గడ్డం రాజు, మహిళా మోర్చా నాయకురాలు జోతి, వెంకటేష్, సహదేవ్, విష్ణు, మోహన్, రమేశ్వర్, రవి,జి శ్రీనివాస్, శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
04-05-2024
5

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ హోమ్ ఓటింగ్

### పర్యవేక్షించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఇంటి నుంచి ఓటు సేకరించే (ఓట్ ఫ్రమ్ హోమ్) ప్రక్రియను నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ పకడ్బందీగా నిర్వహిస్తున్నామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమవగా ఈ నెల 6వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. మొదటి రోజున పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల బృందాలు ఆయా రూట్ల వారీగా తమకు నిర్దేశించిన ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి వారి ఓటును సేకరించారని తెలిపారు. హోమ్ ఓటింగ్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అధికార బృందాల పనితీరును నిశితంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా, ఇంటి వద్ద నుండే ఓటు వేసేలా ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తేవడం వల్ల సీనియర్ సిటిజన్లు, దివ్యంగులకు ఎంతో వెసులుబాటు లభించిందని, ఇళ్ల వద్దనే వారు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. హోమ్ ఓటింగ్ కోసం నియమించబడిన బృందాలు ఆయా రూట్లలో తిరుగుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నాయని, ఓటర్ల ఇళ్ల వద్దనే ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేసి, ఓటు గోప్యతకు ఏమాత్రం భంగం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకున్నామని వివరించారు. వీడియో చిత్రీకరణతో పాటు సూక్ష్మ పరిశీలకులు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో మొత్తం 1758 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సదుపాయాన్ని వినియోగించుకోనుండగా, వీరిలో 85 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 859 మంది, దివ్యంగ ఓటర్లు 899 మంది ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, నూటికి నూరు శాతం గోప్యతను పాటిస్తూ పూర్తి పారదర్శకంగా హోమ్ ఓటింగ్ జరిపిస్తున్నామని అన్నారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో మొత్తం 50 బృందా లు హోమ్ ఓటింగ్ లో పాల్గొంటున్నాయని, ప్రతి బృందంలో పీ.ఓ, ఓపీఓతో పాటు మైక్రో అబ్జర్వర్, వీడియో గ్రాఫర్, పోలీస్ సిబ్బంది ఉన్నారని తెలిపారు. హోమ్ ఓటింగ్ కోసం అర్హత పొందిన వారికి అధికారుల బృందం వచ్చే సమాచారా న్ని ముందస్తుగానే క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా గోప్యతను పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియను జరిపిస్తున్నామని తెలిపారు. హోమ్ ఓటింగ్ కు సంబందించిన సమాచారాన్నిఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందస్తుగానే తెలియజేయడంతో పలుచోట్ల వారు కూడా పరిశీలిస్తున్నారని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారు తాము ఏ అభ్యర్థికి ఓటు వేశామనే విషయాన్ని ఇతరులు ఎవరికీ తెలుపకుండా గోప్యంగా ఉంచుతూ, స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

### ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. పార్లమెంటు సెగ్మెంట్ లోని నిజామాబాద్ రూరల్ శాసనసభా నియోజకవర్గానికి సంబంధించి నిజామాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ సేకరణ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు జాగ్రత్తలు సూచించారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని, అనవసర తప్పిదాలకు పాల్పడకూడదని హితవు పలికారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. కాగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం

### ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 45వ డివిజన్ లో భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను ఆశీర్వదించి పంపించారని బిగాల గణేష్ గుప్తా అన్నారు. అందులో భాగంగానే నిజామాబాద్ నగరంలో అత్యధిక మెజార్టీ ఇచ్చి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఫ్రీ బస్సు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు రుణమాఫీ లేదు, కళ్యాణ్ లక్ష్మి లేదు, రైతు బంధు లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. కరెంటు లేక, నీళ్లు రాక పొలాలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే దేవుళ్ళ మీద ఓట్లు వేసి అబద్ధాలు చెబుతున్నారన్నారు. బిజెపి ఎంపీ వచ్చిన 100 రోజుల్లో పసుపు బోర్డు తీసుకువస్తానని బాండ్ పేపర్ ఇచ్చి ఐదు సంవత్సరాలైనా ఏమి చేయలేకపోయారన్నారు. కరోనా టైంలో ప్రజలను ఆదుకునే శక్తి లేదు కానీ మళ్లీ పసుపు బోర్డు పేరు చెప్పి ఓట్లు దండుకుందామని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలు ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నగరంలో అడుగడుగునా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, మళ్లీ సీఎం కేసీఆర్ కావాలని వేడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, 45వ డివిజన్ అధ్యక్షుడు సూదం రవిచందర్, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, కరిపే రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు ఫ్యాక్టరీలు తెరిచే యత్నం ఎన్నికల స్టంట్

### చెరుకు ఫ్యాక్టరీలు యంత్రాలు పనిచేయవని భూముల అమ్ముకునే ప్లాన్

### ఫ్యాక్టరీలు తెరిచేందుకు 800 కోట్లు అవసరం కాగా 5 శాతం నిధులు విడుదల

### కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గల్ఫ్ బోర్డ్, రైతుల రుణమాఫీ ఎక్కడ..?

### విలేకరుల సమావేశంలో నిజామాబాద్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చెరుకు రైతులను, కార్మికులను మోసం చేసేందుకే షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ పేరిట 43 కోట్ల నిధులను విడుదలకు బ్యాంకర్లతో చర్చలు జరిపిందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఫ్యాక్టరీ తెరవడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదని, ఇది కేవలం ఎన్నికల స్టంట్ అని నిజామాబాద్ ఎంపీ, బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెరుకు రైతులను ఆదుకోవాలని, చక్కెర ఫ్యాక్టరీ తెరవాలని ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, దానికి ఒక విధివిధానాలు అంటూ ఏమీ లేవని, అసలు ఫ్యాక్టరీల పునః ప్రారంభానికి ప్రణాళిక లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే చక్కెర ఫ్యాక్టరీలు తెరిపిస్తామని ఒక కమిటీ వేశారని, ఆ కమిటీలో మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు సభ్యులుగా ఉన్నారని, వారు ఫ్యాక్టరీని సందర్శించి 2025 డిసెంబర్ లో ఫ్యాక్టరీ తెరవచ్చని ఒక నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. కేవలం ఎన్నికలు ఉన్నాయని ఇటీవల నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో పర్యటించిన రేవంత్ రెడ్డి మాట మార్చి చక్కర ఫ్యాక్టరీని సెప్టెంబర్ 17 లోపు తెరుస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో కాంగ్రెస్ పార్టీకి ఎంత బూస్ట్ ఇచ్చినా మైలేజీ పెరగకపోవడంతో కేవలం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి కోసమే రూ.43 కోట్లను బ్యాంకుల బకాయిల కట్టేందుకు నిధులు విడుదల చేశారని అన్నారు. నాలుగు బ్యాంకులకు 3 చక్కెర కర్మాగారాల నుంచి 202 కోట్ల బకాయిలు ఉన్నాయని అవి 12 శాతం వడ్డీతో చెల్లించాల్సి ఉందని తెలిపారు. వాటిని కట్టిన తర్వాత ఫ్యాక్టరీ పార్ట్నర్‌గా ఉన్న గోకరాజు గంగరాజుకు 262 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఫ్యాక్టరీ ప్రస్తుత పరిస్థితుల్లో నడవలేదని, యంత్రాల కోసం మరమ్మతుల కోసం మరో 50 కోట్లు అవసరమని ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. చెరుకు రైతులకు చెరుకును పండించడానికి ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి ఉందని ఇవి అదనమని తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ కేవలం ఎన్నికల స్టంట్ గా ఉంటూ 43 కోట్లు విడుదల చేసి తాము ఫ్యాక్టరీ తెరుస్తామని ప్రజలను, ముఖ్యంగా రైతులను వంచించేందుకు సిద్ధమైందని, ఎన్నికలు పూర్తయితే ఆ పార్టీకి ఎవరు గుర్తు రారని అన్నారు. దాదాపు 800 కోట్ల నిధులు, అంతేకాకుండా యధాతధంగా చక్కెర కర్మాగారం నడిపేందుకు ఎవరు సిద్ధంగా లేరని దాని పార్ట్నర్ కూడా సుముఖంగా లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానంగా రేవంత్ రెడ్డి హయాంలోని యంత్రాంగం ఏర్పాటు చేసిన చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ లోని సభ్యులైన మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కమిటీ సభ్యత్వాలకు రాజీనామా చేయాలని అరవింద్ డిమాండ్ చేశారు. 800 కోట్లు అవసరం ఉన్నచోట 43 కోట్లు విడుదల చేసి ప్రజలను మరోసారి మభ్యపెట్టి పని జరుగుతుందని ఇది కేవలం ఎన్నికల స్వార్థ ప్రయోజనాల కోసమే నని ఆరోపించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉంటే హైదరాబాద్ యూనివర్సిటీతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ యూనివర్సిటీలను కూడా ముస్లిం యూనివర్సిటీలుగా మారుస్తారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలంటే ఓటు బ్యాంకు రాజకీయాలకి పరిమితం అని అన్నారు. ఆ పార్టీకి ప్రధానంగా ఇక్కడ పోటీ చేస్తున్న జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ స్టాండర్డ్ ఏదీ అనేది ఇప్పటికీ స్పష్టం చేయడం లేదని అన్నారు. భారతీయ జనతా పార్టీకి చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఇండియన్ పీపుల్స్ ఫోరం ఆధ్వర్యంలో గల్ఫ్ లోని ప్రవాసీలకు ఉచిత వైద్యం న్యాయ సేవలను దశాబ్ద కాలంగా అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల రుణమాఫీ పై చిత్తశుద్ధి లేదని రేవంత్ రెడ్డి ఆగస్టు 15న 2 లక్షల మాఫీని చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రుణమాఫీ పై కమిషన్ వేస్తామని ఉందని దానికి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ కులచారి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి న్యాలం రాజు, నాయకులు స్రవంతి రెడ్డి, ప్రవళిక, ఎర్రం సుధీర్ కుమార్, సాదుల సాయి వర్ధన్, రాఘవేంద్ర రాము తదితరులు పాల్గొన్నారు.

# మగ్గిడి జడ్పీహెచ్ఎస్‌లో వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



వేసవి సెలవుల సందర్భంగా మగిడి పాఠశాల క్రీడా మైదానంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభమైందని వాలీబాల్ కోచ్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మధు తెలిపారు. 15 రోజులపాటు ఉచితంగా నిర్వహించే ఈ వేసవి శిక్షణ శిబిరంలో ప్రత్యేక శిక్షణ ద్వారా మేలుకువలతో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొనే విధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేడం హరిత, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని సీనియర్ నాయకులు, బోధన్ మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా శుక్రవారం బోధన్ పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జరిగే అభివృద్ధి గురించి వివరించారు. నిజామాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మోయినుద్దీన్, కార్యనిర్వాహక అధ్యక్షులు హరికాంత్ చారి, మున్సిపల్ కౌన్సిలర్లు మీర్ నజీర్ అలీ, పిట్ల సత్యం, శ్రీకాంత్ గౌడ్, ఇమ్రాన్, అబ్దుల్లా, సీనియర్ నాయకులు దాము, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తల్లారీ నవీన్, నాయకులు ఆదినారాయణ, షర్ఫుద్దీన్, దీన్ దయాల్, ఖలీం, రాములు యాదవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు భేష్

### జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన ప్రత్యేక అధికారి శరత్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లా యంత్రాంగం చేపడుతున్న ముందస్తు చర్యలు భేషుగ్గా ఉన్నాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి శరత్ అభినందించారు. ప్రస్తుత మే మాసంలో ఎండల తీవ్రత అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. శుక్రవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి జిల్లాలో మంచి నీటి సరఫరా పరిస్థితిపై మండల స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నారని, వేసవి సీజన్ ముగిసేంత వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి శరత్ అధికారులకు సూచించారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య తెరపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తాగు నీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించే ఏర్పాటు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు.

### గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు.. కలెక్టర్

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ..., నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నీటి సరఫరా తీరును పరిశీలించేందుకు వీలుగా నియమించిన మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరుపుతున్నారని అన్నారు. అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలు సైతం నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. నీటి ఎద్దడి నెలకొనే అవకాశం ఉన్న పలు ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించామని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగుతోందని, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉంచామని అన్నారు. సమీక్షలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
04-05-2024



# ఆదరించండి.. అండగా నిలువండి.. ఎంపీగా దీవించండి

### కాంగ్రెస్ తోనే ఉపాధి హామీకి, బతుకు దెరువుకు గ్యారంటీ

### ఉపాధి హామీ కూలి రూ.400 లకు పెంచుతాం

### కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆదరించి అండగా నిలిచి ఎంపీగా దీవించి గెలిపించాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రజలను కోరారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆర్మూర్ నియోజక వర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డితో కలిసి గోవింద్ పెట్, చేపూర్, పిప్రీ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన కూలీలను ఆప్యాయంగా పలుకరిస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అండగా నిలువాలని, ఎంపిగా గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. ఇక్కడ పని చేస్తున్నావ్ వారికి రోజు వారి వేతనం రూ.400 లకు పెంచుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తెనే సాధ్యం అవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డీ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశారని, ఇళు లేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తాం అన్నారు. అదేవిధంగా మహిళలపై భారం పడకుండా సిలిండర్ ను రూ.500లకే అందిస్తున్నాం అన్నారు. మహిళల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం సమర్థవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ప్రారంభిస్తే బిజెపి ప్రభుత్వం కూలీలకు చెల్లించే వేతనంలో కోతలు పెడుతోందని ఆయన విమర్శించారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి వంద రోజులు పనులు కల్పించాలనే నియమాన్ని బీజేపీ ప్రభుత్వం తుంగలోతొక్కి పని దినాలు తగ్గించిందని, ఏటా ఉపాధి హామీ పథకం నిధులు పెంచాల్సి ఉండగా నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రజలు బిజెపి మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని మహిళలను వేడుకొన్నారు. పనిచేసే చోట మౌలిక వసతులు, ఉపాధి కూలీలను తరలించేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, గతంలో రుణమాఫీ చేసినం.. వచ్చే ఖరీఫ్ నాటికి 2 లక్షలు మాఫీ చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు పదేళ్లుగా భర్తీ చేయడం లేదని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాలు భర్తీ చేస్తామని, వేసవిలో కులీలకు 35 శాతం అదనంగా బోనస్ చెల్లిస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఉపాధి హామీ కూలికి ఏటా రు.40 వేలు ప్రయోజనం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కు ఓటేసి, ఎంపీ గా గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను జీవన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి తోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీజేపీలో భారీ చేరికలు...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ నియోజకవర్గ నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో బీజేపీలో భారీగా చేరికలు కొనసాగాయి. శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సమక్షంలో బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండలంలోని మందర్న గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు రావుభ గంగాధర్, బోధన్ మండలంలోని అమ్దాపూర్ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు సిర్ప సుదర్శన్, అమ్దాపూర్ ఉప సర్పంచ్ సంగోజి రాధాకృష్ణ, అమ్దాపూర్ గ్రామస్తులు కుర్మే సురేందర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యులు లక్ష్మణ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్ గౌడ్, గోపీ, కుర్మే హన్మండ్లు, నవత్ సత్యనారాయణ, చింతకుంట సాయిలు, కృష్ణ, సుధాకర్, సురేంధర్ , కృష్ణ, సాయిలు, శేఖర్, సుభాష్ రెడ్డి, ప్రశాంత్, స్వామి, నరేష్, సుధాకర్, సాంబయ్య, రాజేంద్రర్, శ్రీను, గంగాధర్, రాజు, సురేష్, మహేష్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పార్టీలను వీడి అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి ఎంపీ అరవింద్ చేతుల మీదుగా కాషాయ కండువా వేసి బీజేపీ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, వివిధ మండలాల అధ్యక్షులు బాలరాజు, ప్రవీణ్, ఇంద్రకరణ్, మనోహర్, ప్రధాన కార్యదర్శులు జిల్కర ప్రవీణ్, సాయినాథ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దేశాన్ని బిజెపి బందీ ఖానా నుంచి విముక్తి ఇద్దాం

### సిపిఎం ఆధ్వర్యంలో బుక్ లెట్ విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



బిజెపి బందీ ఖానా నుంచి విముక్తి చేద్దాం... ఓటుతో బిజెపిని ఓడిద్దాం.. మతరాజ్యం వద్దు, ప్రజాస్వామ్యమే ముద్దు అని కోరుతూ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ వేసిన బుక్లెట్ ను జిల్లా పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దేశాన్ని నియంతృత్వం మతతత్వం విధానాలను ఎదిరించి లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కొరకు ప్రజలందరూ బిజెపిని ఓడించాలని, కూటమి భాగస్వామ్యైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నికైన బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చెప్పకపోవడంతో పాటు జిల్లా అభివృద్ధి కొరకు నిధులను రాబట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అదేవిధంగా ప్రజల్లో వైశాల్యాలను పెంచడానికి ప్రయత్నం చేయటం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని, అందువల్ల జిల్లా ప్రజానికం అరవింద్ ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు కరపత్రాలు బుక్లెట్ల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, నాయకులు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేట్ మరమ్మత్తులు చేపట్టిన సిబ్బంది..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో ఉన్న రైల్వే గేట్ వద్ద బస్సు ఢీ కొన్న ఘటనతో చెడిపోయిన రైల్వే గేట్ కు సిబ్బంది మరమ్మత్తులు చేపట్టారు. గురువారం రాత్రి ఆర్టీసీ ప్రైవేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో గేట్ ను ఢీ కొట్టిన ఘటనలో బోధన్ నుండి రాకాసిపేట్ వెళ్లే దారిలో గల రైల్వే గేట్ చెడిపోయిన సందర్భంగా శుక్రవారం వరకు బీప్ శబ్దం నిరంతరంగా వస్తుండడంతో స్థానికులు రైల్వే అధికారి ఆర్పిఎఫ్ సిఐ సుబ్బారెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో జిల్లా అధికారి స్పందించి శుక్రవారం సాయంత్రం సిబ్బందిని పంపించారు. సిబ్బంది రెండు గంటలు శ్రమించి మరమ్మత్తులు పూర్తి చేశారు. దీంతో వాహనదారులకు ఉపషమనం లభించినట్లయింది.

## బాధిత జర్నలిస్టుకు టీయుడబ్ల్యూజే ఆర్థిక సహకారం

### మానవత్వాన్ని చాటుకున్న నిజామాబాద్ జిల్లా శాఖ

### విరాహత్ అలీ చేతుల మీదుగా సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



డయాబేటిక్ ప్రభావంతో కాలును కోల్పోయిన ఓ పేద జర్నలిస్టుకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) నిజామాబాద్ జిల్లా శాఖ అండగా నిలిచి, లక్షా యాభై వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి, మానవత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి కేంద్రంగా, దాదాపు 30ఏళ్ళ పాటు ప్రముఖ దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసిన రామకోటి వెంకట్ ఆర్థిక పరిస్థితులు బాగులేక బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ కు వలస వెళ్ళాడు. బోరబండ, గాయత్రీ నగర్ లోని ఓ ఆలయంలో పూజారిగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు నెలల క్రితం హఠాత్తుగా షుగర్ లెవెల్స్ పెరిగిపోయి రెండు కాళ్ళు ఇన్ఫెక్షన్ కు గురయ్యాయి. చికిత్స సాధ్యం కాకపోవడంతో కూడికాలును తొలగించేసారు. ఇంకో కాలుకు కూడా ప్రమాదం పొంచి ఉందని వైద్యులు తేల్చి చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న టీయుడబ్ల్యూజే నిజామాబాద్ జిల్లా శాఖ, తమ శ్రేయోభిలాషుల నుంచి లక్షా యాభై వేల రూపాయల విరాళాన్ని సేకరించి శుక్రవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ చేతులమీదుగా బాధితుడు రామకోటి వెంకట్ కు ఆర్థిక సహకారాన్ని అందించింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంజీవ్, అరవింద్ బాలాజీల నేతృత్వంలో జరిగిన ఈ సహాయ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిరిగాద ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి. ప్రమోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### జీవన్ రెడ్డికి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

### మాజీమంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ పార్టీతోనే సంపూర్ణంగా అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని హామల్ వాడి లో గల డివిజన్ నెంబర్ 36లో విక్కీ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్నర్ మీటింగ్లో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకి ఓటు వేసి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించడం ద్వారా కేంద్రంలో అధికారం లోకి వచ్చి మరింత బలపడి మరింత అభివృద్ధిని చేస్తుందని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి దేశానికి చేసింది ఏమీ లేదని, కేవలం మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టిందని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా అవినీతి చేసి ప్రజల ధనాన్ని దోచుకున్నారని, ప్రజలకు ఉపయోగపడే పనులు గాని, అభివృద్ధి గాని చేసింది శూన్యమని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రజలను మతాల పేరుతో రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభేదాలను సృష్టిస్తుందని, కానీ బిజెపి ఏ రోజు అభివృద్ధి గురించి మాట్లాడిందే లేదని, మాయ మాటలు చెప్పడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నో అభివృద్ధి పనులను మొదలు పెట్టిందని అందులో భాగంగా ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం, ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం, 30 వేల ఉద్యోగ కల్పన చేయడం వంటి పనులు చేసిందని అదేవిధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశాన్ని మరింత అభివృద్ధి వైపు తీసుకెళ్తుందని, మీ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజల కోసం ఆలోచించే జీవన్ రెడ్డికి ఓటు వేసి ఆయనకు మద్దతుగా నిలవాలని ఆయన అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువ న్యాయం ద్వారా చదువుకున్న యువతకు ఉద్యోగం కల్పిస్తామని, నారి న్యాయం ద్వారా ప్రతి పేద మహిళలకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు అందిస్తామని, రైతు న్యాయం ద్వారా రైతులకు దేశవ్యాప్తంగా రుణమాఫీ చేసి రైతులు పండించిన పంట మద్దతు ధరకు చట్టభద్రత కల్పిస్తామని, శ్రామిక న్యాయం ద్వారా ఉపాధి హామీ కూలీలతో పాటు ప్రతి కార్మికుడికి రోజువారి వేతనం రూ.400 ఉండే విధంగా చేస్తామని, సామాజిక న్యాయం ద్వారా కులగణన చేసి ప్రతి వ్యక్తి ప్రతి వర్గం ప్రజలకు సమాన న్యాయమందే విధంగా చేస్తామని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీకి గెలిపించి దేశ అభివృద్ధికి తోడ్పడగలరని జీవన్ రెడ్డికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, ఢిల్లీ భక్తవత్సలం, నరాల రత్నాకర్, మల్లేష్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా చలి వేంద్రాలు బాటసారులకు ఎంతో ఉపయోగమని అన్నారు. స్థానిక ఖలీల్ వాడి లోగల రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ప్రాంతంలో అన్ని ఆసుపత్రులే ఉన్నాయని కనుక రోగుల బంధువులకు, బాటసారులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, ప్రతి మండలంలో మండల రెడ్ క్రాస్ కార్యవర్గం ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి అరుణ్ బాబు, ఈసీ మెంబెర్ సూర్య నారాయణ, వెంకట కృష్ణ, ఎం.సి మెంబెర్స్ సోలొమన్, శ్రీనివాస్ రావు, హన్మంతు రావు, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పై ఫేక్ వీడియో

బిజెపి ఎంపీ, కరీంనగర్ లోక్ సభ అభ్యర్థి బండి సంజయ్‌పై ఫేక్ వీడియోను సృష్టించారనే ఆరోపణలపై కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదయింది. సంజయ్ అనని మాటలను అన్నట్లుగా డీప్ ఫేక్ వీడియోలు, కాల్ రికార్డులు సృష్టించి తన సోషల్ మీడియాఖాతాలో దుష్ప్రచారం చేశారంటూ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, పోలీసులకు బిజెపి నేత మురలీకృష్ణ ఫిర్యాదు చేశారు. బిజెపి నేతల ఫిర్యాదుపై స్పందించిన కరీంనగర్ టూటౌన్ పోలీసులు కాంగ్రెస్ అభ్యర్థిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అమిత్ షా ఫేక్ వీడియో కలకలం రేపుతోంది. దీనికి సంబంధించి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి. తెలంగా ణలోను ఐదుగురు కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జులను అరెస్ట్ చేశారు. వారికి ఈరోజు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 04-05-2024


## ఉస్మానియా యూనివర్సిటీ పై వస్తున్న వదంతులు నమ్మవద్దు

**ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు సాగర్ నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఉస్మానియా యూనివర్సిటీ పై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు బానోతు సాగర్ నాయక్ అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ ఎస్ యు ఐ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు, ప్రతి సంవత్సరం ఎప్పటి మాదిరిగా వేసవి సెలవుల్లో భాగంగా సెలవులు ఇచ్చినట్టు ఈ సంవత్సరం ఇచ్చారు కానీ విద్యార్థుల కోరిక మేరకు పోటీ పరీక్షల నేపథ్యంలో సమ్మర్ వెకేషన్ హాలీడేస్ లో హాస్టల్ ఓపెన్ చేసి మెస్ కూడా ఓపెన్ చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా యూనివర్సిటీ లో ఎలాంటి తాగునీరు, కరెంట్ సమస్య లేదనీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, విద్య శాఖ వారితో చర్చించకుండా సర్క్యులర్ రిలీజ్ చేసినందుకు చీఫ్ వార్డెన్ కు షోకాజ్ నోటీస్ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా వీసీ హాస్టల్, మెస్ కూడా ఓపెన్ చేస్తున్నట్లు సర్కులర్ ఇచ్చారనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ నాయకులు సందీప్, లింగస్వామి, చందర్, సంజయ్, వినోద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు షరతులు లేని 4 వేల పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు

**కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి హామీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ భరోసా సమ్మేళన కార్యక్రమం నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ బీడీ పరిశ్రమను నరేంద్ర మోడీ సర్కార్ సంక్షోభంలోకి నెట్టివేసిందని, కోట్పా లాంటి చట్టం తీసుకురావడం వల్ల బీడీ కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. కానీ బీడీ కార్మికుల కష్టాలు ఎరిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా నిజాం సాగర్ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రత్యక్షంగా కార్మికుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్న నేతలు మరి ఎవరూ లేరని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే షరతులు లేకుండా నాలుగు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించి, బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ సౌకర్యం కల్పిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అండగా నిలబడతామని, కనీస వేతనాలు అమలకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్, గడుగు గంగాధర్, మానాల మోహన్ రెడ్డి, నరాల రత్నాకర్, కేశ వేను, ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్, బీడీ కార్మిక సంఘం నాయకులు గుడాల కల్పన, మంజుల, మీరా, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఓగీత కార్మికుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడగా ఆయన కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రమాద భీమా చెక్కును అందజేశారు. ఎడపల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో 25మంది గీత కార్మికులకు జనరల్ ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టారు. ఈక్రమంలో గీత కార్మికుల్లో సభ్యుడైన బండి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం ఇన్సూరెన్స్ సంస్థ మృతుని భార్య బండి ఉమకు ఇన్సూరెన్స్ సంస్థ తరపున ఎడపల్లి గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు రవీందర్ గౌడ్,అధ్యక్షుడు పుట్ట అశోక్ గౌడ్,తో పాటు భీమా సలహాదారుడు శుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట నర్సాగౌడ్, మల్లగౌడ్,నారా గౌడ్, ప్రభాకర్ గౌడ్, దాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, నర్సాగౌడ్, బాలరాజు గౌడ్, తదితరులు ఉన్నారు.

## శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**పూజిత జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ హాఫీజ్ పెట్ డివిజన్ హుడా కాలనీ నందు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలవాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు..

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండలములోని పలు గ్రామాలలో, కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం నిర్వహిస్తుంది. శుక్రవారం ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యములో, అమ్రాద్, మాక్లూర్ కేంద్రములో గ్రామాలలో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయనమాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో వందరోజుల లోపే నాలుగు గ్యారెంటీలను పూర్తి చేస్తూ, మిగతా రెండు గ్యారెంటీలను కూడా త్వరలోనే పార్లమెంటు ఎలక్షన్ ముగిసిన వెంటనే ఇప్పిస్తామని, ఇదే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తాదని చెబుతూ, ఉచిత కరెంటు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతులకే కాకుండా గృహ అవసరాల కోసం, విని యోగించే, పేద, మధ్య, కుటుంబాలకు కూడా 200 యూనిట్లు వాడుకునే వారికి కరెంటు ఉచితంగా ఇస్తున్నామని, మహిళల కోసం గృహ అవసరాల కోసం వినియోగించ సిలిండర్ ను 500 రూపాయలకే ఇస్తున్నామని, రానున్న రోజులలో ఆర్మూర్ నియోజకవర్గానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు సాంగ్షన్ చేస్తాడని, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెబుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా, పాఠశాలలో విద్యార్థులకు నీటి సదుపాయము, అలాగే పాఠశా ల గదిలోని చిన్నచిన్న రిపేర్లకు గాను, అలాగే బాత్రూములకు బడ్జెట్ విడుదల చేసిందని,ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజులలోనే హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమములో ఈయనతోపాటు మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్,. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటే శ్వర్ రావు, జిల్లా పంచాయతిరాజ్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్.అజార్ కిషన్ రావు, సురేందర్ రావు, గోవర్ధన్ మాక్లూర్ మండల యూత్ అధ్యక్షులు రాజు నాయక్. మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్. దయాకర్ రావు, రాజేశ్వర్,అమ్రాద్ సొసైటీ అధ్యక్షులు, శ్రీనివాస్ గౌడ్,,మండల బీసీ సెల్ అధ్యక్షులు, దేగ పోశెట్టి, డ్యానియల్, హాలీం, ఆరిఫ్, జాఫర్, మతిన్ ఫాషా, తదితరులు పాల్గొన్నారు.

## అబ్జర్వర్ తో కలిసి సీఎంసీలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీఎంసీ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టనుండగా, ఈ మేరకు కౌంటింగ్ కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ తో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఇతర సహాయ రిటర్నింగ్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుతో పాటు నిజామాబాద్ అర్బన్, రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కూడా సీఎంసీలోనే చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు గదులు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్ కు వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల వద్ద సీ.సీ కెమెరాల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, ఇతర సదుపాయాలకు సంబంధించి కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని, తుది దశకు చేరిన పనులను వేగవంతం చేసి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ సాకేత్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి యోహాన్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల అధికారులున్నారు.

## ఎమ్మెస్సి ఫారంలో బైక్ చోరీ.. వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు






టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఉండడంతో ప్రజలు బెంబేలెత్తు తున్నారు. ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి ఫారంలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు ఓ బైక్ ను ఎత్తుకెళ్లారు. వివరాలిలా ఉన్నాయి.. జైతపూర్ గ్రామానికి చెందిన మంగళి నరేష్ అనే వ్యక్తికి చెందిన ఏపీ25 ఏ ఎల్ 7271 నెంబరు గల హీరోహెూండా గ్లామర్ బైక్ ను తన హెయిర్ సెలూన్ ముందు పార్క్ చేసి ఉంచాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి ఆ బైక్ ను దొంగిలించుకొని వెళ్ళాడు. నరేష్ షాపు బయటకి వచ్చి చూడగా బైక్ లేకపోవడంతో ఆందోళన చెందిన నరేష్ స్థానికులకు సమాచారం అందించారు. అలాగే బాధితుడు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదిలావుండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి బైక్ చోరీ చేస్తున్న దృశ్యాలు అక్కడే గల సీసీ కెమెరాలల్లో నిక్షిప్తమయ్యాయి. గత నెలరోజుల్లో జానకంపేట్ గ్రామంలో రెండు ఇండ్లలో దొంగలు చోరీకి పాల్పడి బంగారం, వెండి,నగదు, సెల్ ఫోన్ లు, ఎత్తుకెళ్లడం చూస్తుంటే దొంగలు పోలీసులకు సవాళ్లు విసురుతున్నట్లు కనబడుతుంది. ఇకనైనా పోలీసులు గ్రామంలో గస్తీ పెంచి దొంగల చేతివాటానికి కళ్లెం వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## హయత్ నగర్‌లో ఘనంగా వీర్ హెల్త్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



హయత్ నగర్ భాగ్యలత విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న బీడీఎల్ కాలనీలో నూతనంగా వీర్ హెల్త్ కేర్ హాస్పిటల్ ను స్థానిక శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ఇక్కడ వీర్ హెల్త్ కేర్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందరికీ అందుబాటు ధరలో మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు సూచించారు. వైద్యం కోసం వచ్చే రోగులు వైద్యులను దేవుళ్ళుగా భావిస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్యం అందించాలన్నారు. అనంతరం డాక్టర్ కిరణ్ కార్తీక్ వీరంకి (పీడియాట్రిక్స్), డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి తుమ్మూరు (పల్మనాలజిస్ట్),డాక్టర్ కట్ల విజయపాల్ (జనరల్ మెడిసిన్) మాట్లాడుతూ వీర్ హెల్త్ కేర్ హాస్పిటల్ లో అనుభవజ్ఞులైన డాక్టర్లతో వైద్యం అందించడం జరుగుతుందన్నారు. తమ ఆసుపత్రికి వచ్చే రోగులకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. లాభా పేక్ష లేకుండా ప్రజలు అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా ఇక్కడ హాస్పటల్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్కాజ్ గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, సీనియర్ నాయకులు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు..

**కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన వెంకటేష్ గౌడ్, నరేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డి సమక్షంలో ఆల్విన్ కాలనీ ఫేస్ 1 కాలనీకి చెందిన బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాలనీ అధ్యక్షుడు అయిన బత్తిన వెంకటేష్ గౌడ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, గిరి ప్రసాద్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, సయ్యద్, యదగిరి, నరసింగరావు, రఘు, హేమలత, ఖదీర్, నరసింహ రెడ్డి, వెంకటస్వామి, సోమయ్య గౌడ్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంను కలసిన పిడికిటి గోపాల్ చౌదరి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఇటీవల బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా, పిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంని వారి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగాపిడికిటి గోపాల్ చౌదరి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం పని చేస్తానని తెలియజేసారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
04-05-2024


# నిప్పుల కొలిమిలా రాష్ట్రం.. అగ్నిగుండంలా మారిన 22 జిల్లాలు..!

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



రాష్ట్రంలో వేసవి తీవ్రత రోజురోజుకూ ఎక్కువవుతున్నది. కేంద్ర, రాష్ట్ర వాతావరణ పరిశోధనా కేంద్రాలు పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో వార్నింగ్‌లు జారీచేశాయి. ఈ నెల 5వ తేదీ వరకూ వేసవి తీవ్రత మరింత పెరుగుతుందని, ఉపశమనం కలిగే అవకాశం లేదని స్పష్టం చేశాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 43 డిగ్రీలకంటే ఎక్కువే పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కానీ ఉత్తర, తూర్పు జిల్లాల్లో మాత్రం 46 డిగ్రీలు దాటింది. రానున్న నాలుగైదు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని హైదరాబాద్‌లోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెడ్ డాక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని, వడగాలులు వీస్తాయని స్పష్టం చేశారు.రానున్న నాలుగైదు రోజుల్లో మహబూబ్‌నగర్,నారాయణపేట,వనపర్తి, జోగులాంబ గద్వాల,నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, వరంగల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మ,, సూర్యాపేట, నల్లగొండ, తదితర జిల్లాల్లో తీవ్ర స్థాయిలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని 22 జిల్లాలు రెడ్ జోన్‌లోకి వెళ్ళిపోయాయి. గడచిన నాలుగు రోజులుగా ఎండ తీవ్రతతో అవి రెడ్ జోన్ లోనే కొసాగుతున్నాయి. మరో నాలుగైదు రోజుల పాటూ అదే పరిస్థితి కొనసాగనున్నది. కేవలం పది జిల్లాలు మాత్రమే ఎల్లో అలర్టులో ఉంటున్నాయి. మిగిలిన జిల్లాలన్నింటికీ ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. రాష్ట్రంలో శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల మధ్యలో అన్ని జిల్లా కేంద్రాల నుంచి వచ్చిన గణాంకాలను పరిశీలిస్తే అత్యధికంగా నల్లగొండ జిల్లా ఇబ్రహీంపేటలో 46.6 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా మునగాల, జగిత్యాల జిల్లా నేరెళ్ళలో 46.4 చొప్పున, మంచిర్యాల జిల్లా జన్నారంలో 46.2, పెద్దపల్లి జిల్లా సుగ్లాంపల్లిలో 46.2, వరంగల్ జిల్లా గొర్రెకుంటలో 46.1, నాగర్‌కర్నూల్ జిల్లా కిస్టంపల్లిలో 46 డిగ్రీల చొప్పున పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో 22 జిల్లాల్లో 45 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన జిల్లాల్లో 43.8 నుంచి 45 డిగ్రీల మధ్యలో రికార్డయింది. ఈ సీజన్‌లో సాధరణంతో పోలిస్తే 4 డిగ్రీలు ఈ సంవత్సరం ఎక్కువగా ఎండలు కాస్తున్నట్లు ప్రాంతీయ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో నికళానగర్ లో స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా పసుమాముల మాజీ కౌన్సిలర్ పాడి జంగయ్య తో పాటు వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ చెవుల స్వప్న చిరంజీవి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సిఎం కేసిఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

## పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-పటాన్ చేరు:



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్ సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా మే 8తేదిన పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులు ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో బూత్ కమిటీల సమావేశం

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో టిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గస్థాయి బూత్ కమిటీ సమావేశంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్ సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి రాబోయే పది రోజులపాటు ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలని, ప్రతి ఓటరుని వ్యక్తిగతంగా కలిసి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా విజ్ఞప్తి చేయాలని కోరారు. గ్రామస్థాయి నుండి బిఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ మండల్ ఎంపీపీ దేవానంద్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులను సన్మానించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ లో గల జీవన్ జ్యోతి హైస్కూల్ లో పదోవ తరగతి పరీక్షలలో అద్భుత మార్కులు సాధించిన బాబ్లీ (10/10), అంబిక (9.5), అమృత (9.3), ఫెడ్రిక్ (9.3), రఘుపతి (9.3) విద్యార్థులను ఉపాధ్యాయులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ జె.రాజ శేఖర్, లూయిస్, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో బీజేపీ జోరు...

## ఈటెల గెలుపు ఖాయం.. మెజార్టీ యే ముఖ్యం..

## అల్లాపూర్ డివిజన్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ లో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీ ఈటల రాజేందర్ గారి గెలుపుకై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గారు డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్‌ని గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి ఎంపీగా రాజేందర్ ఎన్నికైతే అల్లాపూర్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కావున ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో బంజారా ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్.బి నగర్ నియోజకవర్గం హయాత్ నగర్ డివిజన్ కుంట్లూరు రోడ్డులోని స్వామి శంకర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బంజారా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి,ఎల్.బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు కళ్లెం సుజాత రెడ్డి,నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పార్లమెంట్ సభ్యుడిగా బూర నర్సయ్య గౌడ్ చేసిన

# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

- కెసిఆర్ నిన్ను డాక్టర్ సెల్ గా నియమించకపోతే.. భువనగిరి ఎంపీ అయ్యేవాడివా!
- అనైతిక విమర్శలకు నిదర్శనం జంపుజీలాని బూర నర్సయ్య గౌడ్
- విశ్వసనీయత లేని రాజకీయ బేహారి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ!
- రాజగోపాల్ రెడ్డి హెూంగార్డు కూడా కాడు.. హెూం మినిస్టర్ అవుతాడా అన్న విమర్శ అతని సంస్కారహీనతకు నిదర్శనం
- బెల్లం లేని వట్టి బూరెలతో చేస్తున్న ప్రచారంలో తోటి పార్టీ సీనియర్ సహచరులే చిక్కరిస్తున్నారన్న ప్రచారం నిజం కాదా?
- భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సవాల్





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

విద్యావంతులైన రాజకీయ నాయకులు చేసే విమర్శలు ఒకరి వ్యక్తిగత జీవితాలను ప్రభావితం చేసే విధంగా ఉండకూడదు. సహేతుకమైన విమర్శలు చేసి ప్రజల్లో చర్చకు పెట్టాలి అప్పుడే ప్రజలు అభ్యర్థుల వ్యక్తిత్వాలను బేరీజుచేసుకొని పార్లమెంట్ కు పంపుతారన్న ఇంకిత జ్ఞానం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌కు లేదని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నిశితంగా విమర్శించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి దశ నుండి తాను రాజకీయాలలో ఉండి తన కాంగ్రెస్ పార్టీకి చేసిన అత్యున్నతమైన సేవలకు గాను అధిష్టానం తనను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా బరిలో ఉంచిందని, ప్రజలు తనను పార్లమెంటుకు పంపితే నియోజకవర్గాలలో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలను ఒకటి ఒకటిగా పరిష్కరించి అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని చామల కిరణ్ కుమార్ రెడ్డి హామి ఇంచినారు. ప్రస్తుత దేశంలో నెలకొని ఉన్న విషమ పరిస్థితుల దృష్ట్యా దేశ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే తన గెలుపు అనివార్యమని గ్రహించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. తన నిబద్ధత, కార్యదీక్షతతో చేస్తున్న ప్రచారాన్ని చూసి ఈర్ష్య చెందిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తన పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. ఒక విద్యావంతుడు, సీనియర్ డాక్టర్, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా, మరోసారి ఓటమిపాలైన నాయకుడిగా చలామణి అవుతున్న అతని స్థాయికి దిగజార్చుకొని వ్యక్తిగత విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ చెరతో డాక్టర్ సెల్ కన్వీనర్‌గా ఉంటూ 2009లో టిఆర్ఎస్ పార్టీలో చేరి డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన స్వార్ధ రాజకీయాల కోసం కెసిఆర్ ను మభ్యపెట్టడంతో నిన్ను 2014లో భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన తరుణాన నీవు కేంద్ర ప్రభుత్వం నియమించే స్టాండింగ్ కమిటీ ఆన్ లేబర్, పార్లమెంటరీ కమిటీ ఆన్ వెల్ఫేర్ ఆఫ్ ఓబిసిలు, కన్సల్టియు కమిటీ ఆన్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సభ్యుడుగా నియమితుడైన నీవు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలకు చేసిన అభివృద్ధి తోపాటు, విద్యావంతులకు స్కిల్ డెవలప్మెంట్ లో వారిలో దాగివున్న ప్రావీణ్యత పెంపొందింపచేసేందుకు నీవు చేసిన కృషి తో పాటు నీవు పాల్పడిన అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని చామల కిరణ్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. రాజకీయాలలో విమర్శలు సహేతుకంగా ఉండాలని, అందుకు విరుద్ధంగా వ్యక్తిగత జీవితాలను బూచిగా చూపి విమర్శలకు దిగితే నీ వ్యక్తిగత కుటుంబ వ్యవహారాలలో జోక్యం చేసుకోవాల్సి వస్తుందని, నీవు ప్రస్తుత నీ కుటుంబంతో ఎదుర్కొంటున్న కేసుల విషయాలను కూడా ప్రజలకు వివరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అంతేగాక పశుపాములలో ఎక్స్ సర్వీస్ మెన్ కు మంజూరు చేసిన ఏడెకరాల భూమిలో యూనివర్సిటీ పొంది ఆగమాగం చేసిన విషయాన్ని సవివరంగా వివరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హైదరాబాదులోనీ ఆస్పత్రులలో భువనగిరి పార్లమెంట్ నియోజకవ ర్గంలోని ఎందరు రోగులకు ఉచిత వైద్యం అందించావు. వైట్ పేపర్ రిలీజ్ చేయ గలవా అని ఆయన డిమాండ్ చేశారు. నీ పదవి కాలంలో ఎన్నిసార్లు కేంద్రంలోని ప్రధానమంత్రి తో ఈ ప్రాంత సమస్యల సాధన కోసం కలిశావు వివరించగలవా అని చామల దుయ్య పట్టారు. అదే జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్ హెచ్ 65 గ్రీన్ కార్డ్ కోసం కేంద్ర మంత్రి నితిన్ ఘడ్గరి తో కలిశారో నీకు తెలుసా అని విమర్శించారు. బిఆర్ఎస్ అభ్యర్థితోపాటు బిజెపి అభ్యర్థులలో చిత్తశుద్ధి లేదని, వారికి పాలన అనుభవరాహిత్యం కలిగినవారని, అటువంటి వారు ప్రజల నుండి ఎలా ఓట్లు కోరుతున్నా రానీ ఆయన ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ, వెనుకబడిన వర్గాల ప్రజలను దెబ్బతీస్తే ఎందుకు భారతీయ జనతా పార్టీ అ ప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి బ్యాక్ లాగ్ నిధులు ఇవ్వకపోవడంతో అనేక అభివృద్ధి పనులు ఆగిపోయాయని కేంద్రం తెలంగాణ ప్రభుత్వానికి ఇచ్చింది గాడిద గుడ్డేనని ఆయన నిశితంగా విమర్శించారు. దేశ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేసిందని ఆయన వివరించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నా, భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న డాష్టికాలను బొంద పెట్టాలంటే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే కేంద్రంలో శాంతి సౌభాగ్యాలతో కూడిన సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సమాజంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, వేద నియోజకవర్గం సీనియర్ నాయకులు, జనగామ నుండి వచ్చిన మహిళా రజక నాయకురాలు పాల్గొన్నారు. అంతకన్నా ముందు ఆయా నియోజకవర్గాల రజక ఆత్మీయ సమ్మేళనం లో కాంగ్రెస్ అభ్యర్థి ఛానల్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రజకులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి అన్ని పరీక్షిస్తారని ఆయన హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవులతో పాటు, రజక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ రజక ఆత్మీయ సమావేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లకురుగుల రఘుబాబు అధ్యక్షతన నిర్వహించబడింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
04-05-2024


# జగదేవ్ పూర్‌లో నీలం మధుకు జన నీరాజనం





టైమ్స్ఆఫ్ వార్త-పటాన్ చేరు:

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు కార్నర్ మీటింగ్ ఎన్నికల ప్రచారం గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్ల నుంచి జగదేవ్ పూర్ కు చేరుకుని ప్రచారం సాగుతుండగా మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి నీలం మధుకు దారి పొడవున జనం నీరాజనం పలికారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు జగదేవ్ పూర్ నుంచి గాంధీ సెంటర్ వరకు నీలం మధు రోడ్ షోలో ఆనందంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసింహారెడ్డి, ఎలక్షన్ కోఆర్డినేటర్ సురేందర్, ఎలక్షన్ రెడ్డి లతో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచార రథం నుంచి అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వివిధ గ్రామ అధ్యక్షులు, ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో నీలం మధు మాట్లాడుతూ... ఈ రాష్ట్రానికి బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఏం చేశాయో..? చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని బిఆర్ఎస్, బిజెపి అడుగుతున్నాయని, వాస్తవానికి కాంగ్రెస్ పార్టీయే అన్నీ చేసిందని గుర్తుంచుకోవాలన్నారు. మెదక్ పార్లమెంటు నుండి ఎంపీగా గెలిచి ప్రధాని అయిన స్వర్గీయ ఇందిరాగాంధీ ఈ ప్రాంతానికి ఎన్నో కంపెనీలు, ఫ్యాక్టరీలను తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా ఎంతోమందికి ఉపాధి కలిగింది. ఇందిరమ్మ పోటీ చేసినటువంటి గడ్డ నుండి తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపించాలని ప్రజలను అభ్యర్థించారు.

## రావినూతలలో బిజెపి నాయకుల విస్తృత ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామంలో 117 బూతులలో బూత్ అధ్యక్షుడు తాళ్లూరి కిషోర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారాన్ని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతు జ్వాలా నరసింహ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బోళ్ళ బిక్షపతి , ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్, ఓబిసి మోర్చా జిల్లా కార్య దర్శి జంపాల రవి, బిజెపి సీనియర్ నాయకుడు జిదుగు వెంకటేశ్వర్లు యువమోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరశురాం బిజెపి నాయకులు దొంతూ రాధాకృష్ణ మరీదు రామారావు బిజెపి కార్యకర్తలు పాల్గొని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రచారం చేయడం జరిగింది. ఈసారి ఖమ్మంలో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తాంద్ర వినోద్ రావు ని నరేంద్ర మోడీ ప్రతినిధిగా ఖమ్మం నుంచి ఢిల్లీకి పంపించాలని కోరుతూ 50 కుటుంబాలలో ప్రచారం చేయడం జరిగింది. ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తూ ఈసారి పువ్వు గుర్తుకి ఓటేస్తామని సానుకూలంగా స్పందించారు.

## ఆర్మూర్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల అమ్రాద్ లో చెయ్ పై చర్చ, అలాగే గోటుముకుల గ్రామంలో, ఎన్నికల సందర్భంగా నిర్వహించిన, మహాజన్ సంపర్క్‌లో భాగంగా ఆర్మూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే పైడిరాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఆర్మూర్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఆర్మూర్ నియోజక వర్గంలో 10 వేల ఇండ్లు నియమించే బాధ్యత నాదేనన్నారు. నేను ఏదేని అక్రమ పనులు చేస్తే, అదేరోజు ఎమ్మెల్లె పదవికి రాజీనామా చేస్తానన్నారు. అరవింద్ నిజామాబాద్ ఎంపీ గా గెలిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెచ్చి,ఆర్మూర్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అబద్ధపు వాగ్దానాలు నమ్మవద్దని అన్నారు. కార్యక్రమములో మాక్లూర్ మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు అనీల్ కులకర్ణి,ముప్పెడగంగారెడ్డి, వినోద్ కుమార్, కంచెట్టి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్..

(మొదటి పేజీ తరువాయి)..




### హైకోర్టులో బిఆర్ఎస్ పిటీషన్

ఇదిలా ఉండగా, లోక్ సభ ఎన్నికల వేళ రాధాకిషన్ రావు వాంగ్మూలం పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్‌గా మారిన క్రమంలోనే బిఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. ఎన్నికల వేళ ఈ కేసులో ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీపై అసత్య ప్రచారం చేస్తున్నారని హైకోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో తమ పార్టీపై నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన పట్టించు కోలేదని, అందుకే హైకోర్టును ఆశ్రయించామని పిటిషన్‌లో వెల్లడించింది. అయితే హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుందోనని రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## సైబరాబాద్‌లో రూ.98లక్షలు పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తరలిస్తున్న బ్యాంక్ నగదు, రెండు వాహనాలను సైబరాబాద్ పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు రూ.98లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్, శామీర్‌పేట, దుండిగల్ పరిధిలో ఎస్ఓటి పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే బ్యాంక్‌లకు నగదు తీసుకుని వెళ్లే వాహనాలను ఆపి తనిఖీ చేయగా నగదు లభించింది. ఈ వాహనాలకు సరైన క్యూఆర్ కోడ సరిగా లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు సీజ్ చేశారు. డబ్బులు ఎక్కడికి తరలిస్తున్నారు, ఎవరి కోసం తరలిస్తున్నారనే కోణంలో విచారణ చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కెనడా ప్రమాదంలో నలుగురు మృతి

కెనడాలో తప్పుడు మార్గంలో వాహనం నడుపుతున్న ఒక లిక్కర్ స్టోర్ దోపిడీ నిందితుని ఒంటారియో పోలీసులు వెంటాడిన క్రమంలో పలు వాహనాలు ఢీకొనగా నలుగురు వ్యక్తులు మరణించారు. వారిలో కెనడాను సందర్శిస్తున్న భారతీయ దంపతులు, వారి మూడు నెలల మనవడు కూడా ఉన్నారు. టోరంటోకు తూర్పుగా దాదాపు 50 కిలో మీటర్ల దూరంలోని విట్బీలో హైవే 401పై ప్రమాద స్థలంలోనే ఆ నలుగురూ మరణించినట్లు పోలీసులు గురువారం వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు 60 ఏళ్ల పురుషుడు, 55 ఏళ్ల మహిళ భారత్ నుంచి వచ్చినట్లు ఒంటారియో ప్రత్యేక దర్యాప్తు విభాగం (ఎస్ఐయు) తెలియజేసింది. అయితే, మృతుల పేర్లను ఎస్ఐయు వెల్లడించలేదు. పలు వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఆ దంపతుల మూడు నెలల మనవడు కూడా మరణించినట్లు, ప్రమాదం అనంతరం పలు గంటల పాటు హైవే 401ని మూసివేసినట్లు ఎస్ఐయు తెలిపింది. శిశువు తల్లిదండ్రులు 33 ఏళ్ల తండ్రి, 27 ఏళ్ల తల్లి కూడా అదే వాహనంలో ప్రయాణిస్తున్నట్లు, వారిని ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐయు తెలియజేసింది. తల్లికి తగిలిన గాయాలు తీవ్రమైనవనిఆ విభాగం తెలిపింది. 21 ఏళ్ల దోపిడీ అనుమానితుడు కూడా ఆ ప్రమాదంలో మరణించాడని, కనీసం ఆరు వాహనాలు ఢీకొన్నాయని ఒక వార్తా సంస్థ తెలిపింది.

## నరేంద్ర మోడీతోనే భారతదేశం అభివృద్ధి

### బిజెపి రాష్ట్ర నాయకులు డి యస్ వెంకన్న నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



నరేంద్ర మోడీ తోనే భారతదేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి పార్టి రాష్ట నాయకులు డి యస్ వెంకన్న నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామములో ఉపాది హామి కూలీలతో కలిసి ఆయన మహబూబాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ కమలం గుర్తుకు ఓటేసి ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నరేంద్ర మోడి తోనె భారత దేశం అబివృద్ధి చెందుతుందని, అయోధ్యలో రామాలయం నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ దేనని, మోడి సంక్షేమ పతకాల గురించి ఉపాధి హామీ కూలీలకు వివరించారు. మహబుబాబాద్ పార్లమెంట్ స్థానానికి బిజెపి అభ్యర్థి ప్రోఫేసర్ అజ్మీర సీతారాం నాయక్ కి మీ అముల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని వారిని కోరారు.

## ప్రధానిని ఒప్పించి, మెప్పించి జాతీయ రహదారుల నిర్మాణం చేశా..

### బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న రోజుల్లో ప్రతిపక్షమైన బారాస పార్టీలో ఉన్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించి, మెప్పించి, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణానికి విశేష కృషి చేశానని బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ తెలిపారు. శుక్రవారం రాత్రి 9 గంటలకు బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన బిజెపి రోడ్ షో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలను సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈనెల 13న నిర్వహించే పార్లమెంట్ పోలింగ్ లో రెండవ గుర్తైన కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేశారు. తాను గతంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా 10 సంవత్సరాల చేసిన అభివృద్ధి, సంక్షేమ, పథకాలను వివరించారు. తన హయాంలోనే జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని మరోసారి ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ

# ఎడపల్లిలో వడ్డీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్ నియోజకవర్గం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి ఎడపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు.ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్మికుల తో మాట్లాడుతూ... ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని, మూడోసారి నరేంద్ర మోడీ గెలిపించాలని కోరారు.. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు చైతన్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి, అరుణ్, ప్రణయ్, సుధాకర్, నవీన్, ద్యాకం సాయిలు, వేణు,సాయి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పంచాయతీ కార్మికులకు పరిష్కరించాలని,అలాగే గత 6 నెలలుగా చెల్లించాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని లేని యెడల పోరాటం ఉదృతం చేస్తామని గ్రామపంచాయతీ కార్మికులు హెచ్చరించారు. ఈమేరకు కుర్ణపల్లి గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కుర్ణపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జీపీ కార్మికులు ధర్నా నిర్వహించి నిరసన చేపట్టారు.ఈసందర్భంగా జీపీకార్మికులు మాట్లాడుతూ... తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఈ క్రమంలో 6నెలలుగా జీతాలు లేకపో వడంతో జీపీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో అన్ని గ్రామపంచాయతీల్లో జీపీ కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు బకాయి అయ్యాయని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కార్మికులకు వేతనాలు అందలేదన్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.వేతన బకాయిల గ్రాంటును ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు.అంతేకాకుండా జీపీ కార్మికుల,సిబ్బంది సమస్యలు పరిష్కరి ంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో కారోబార్ పాండు, సాయిలు, రాజు, డ్రైవర్ హైమద్, ఎలక్ట్రిషన్ సుధాకర్, గోపి,సాయమ్మ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066